
జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి వై.వీర్రాజు


జెండా ఆవిష్కరిస్తున్న వెటర్నరీ వీసీ పద్మనాభరెడ్డి


జెండావందనం చేస్తున్న ఎస్వీయూ వీసీ రాజారెడ్డి


రామచంద్రాపురం: వెరిటాస్ సైనిక్ స్కూల్ విద్యార్థుల విన్యాసం


తిరుపతి వినియోగదారుల ఫోరంలో..


తిరుపతి మంగళం: అంగన్‌వాడీ కేంద్రంలో గాంధీ, అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న చిన్నారి విశ్వదీప్త్ రెడ్డి

మహిళా వర్సిటీలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన



తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రశంసాపత్రాలు అందుకున్న ఉద్యోగులతో మేయర్ శిరీష, కమిషనర్ హరికృష్ణ



సకల భారతావని సంబరం

తిరుపతి తుడా: జాతీయ పతాకం సగర్వంగా నింగికెగిసింది. సకల భారతావని సంబరంలో మునిగింది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును పురస్కరించుకుని గురువారం నగరంలో నిర్వహించిన గణతంత్ర వేడుక అంబరాన్ని తాకింది. వాడవాడలా మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది.

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరికృష్ణతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛసర్వేక్షణ్, స్మార్ట్‌సిటీ విభాగాల్లో తిరుపతిని జాతీయ స్థాయిలో కీర్తిని ఇనుమడింప చేసేందుకు అధికారులు, సిబ్బంది కృషి ఎనలేనిదన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుడా కార్యాలయ ఆవరణలో వీసీ హరికృష్ణ జెండాను ఆవిష్కరించారు. గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తుడా సెక్రటరీ లక్ష్మీతోపాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ శాఖలో..

తిరుపతి లీగల్: తిరుపతి 3వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఎదురుగా 3వ అదనపు జిల్లా జడ్జి వై.వీర్రాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. న్యాయవాదుల అసోసియేషన్ హాల్ ఎదురుగా అసోసియేషన్ అధ్యక్షుడు దినకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. న్యాయమూర్తులు నాగరాజు, శ్రీనివాసరావు, శిరీష్, కోటేశ్వరరావు, పవన్‌కుమార్, సరిత పాల్గొన్నారు.

వినియోగదారుల ఫోరంలో..

తిరుపతి జిల్లా వినియోగదారుల ఫోరంలో అధ్యక్షుడు పార్థసారథి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వినియోగదారుల కమిషన్ సభ్యులు నాగశశిధర్‌రెడ్డి, స్నేహలత పాల్గొన్నారు.

ఏపీపీలో...

ఉమ్మడి చిత్తూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఏపీపీ వెంకటనారాయణ జాతీయ పతాకాన్ని స్థానిక డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు.

ఎస్వీయూలో...

తిరుచానూరు: ఎస్వీ యూనివర్సిటీలో వీసీ రాజారెడ్డి త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో...


తిరుపతి మహిళా వర్సిటీలో విద్యార్థినుల యోగా విన్యాసాలు

శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఇన్‌చార్జ్ వీసీ కె.రాజారెడ్డి జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. విద్యార్థుల యోగ విన్యాసాలు, నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు, దేశ భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. రిజిస్ట్రార్ రజిని, ప్రిన్సిపాల్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీలో...

వెటర్నరీ వర్సిటీలో జాతీయ పతాకాన్ని వీసీ పద్మ నాభరెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు. కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్‌లో అసోసియేట్ డీన్ డాక్టర్ ఆదిలక్ష్మమ్మ ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ ఎ.రవి, రీసెర్చ్ డైరెక్టర్ కె.సర్జన్‌రెడ్డి పాల్గొన్నారు.

రవాణా శాఖ కార్యాలయంలో..

తిరుపతి మంగళం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జాతీయ జండా రెపరెపలాడింది. మంగళంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో జిల్లా రవాణాశాఖాధికారి సీతారామిరెడ్డి, ఎంవీఐలు శ్రీనివాసరావు, కుసుమ, ఏవోలు శ్రీనివాసులు, విజయప్రసంతి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవందనం సమర్పించారు. మంగళంలోని సప్తగిరినగర్, రణధీర్‌పురం, తిరుమలనగర్, మంగళం పంచాయతీల్లో సచివాలయాల వద్ద జెండా ఎగురవేశారు. అంగన్‌వాడీ స్కూల్లో చదువుకునే కామిరెడ్డి విశ్వదీప్త్‌రెడ్డి బాలుడితో చేత జాతీయ జెండాను ఎగురవేయించారు.

చర్చిలో..

తిరుపతి కల్చరల్: పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు అరుల్ అరుసు ఆధ్వర్యంలో జీవకోన షెకీనా ప్రార్థనా చర్చి ప్రాంగణంలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

విద్యాసంస్థల్లో ..

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతిలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో సందడి చేశారు. మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

చంద్రగిరి: చంద్రగిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, సర్పంచ్ ముదికుప్పం రూపలతో కలసి ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. మండల కార్యాలయాల్లో ఎంపీడీవో రమేష్‌బాబు, తహసీల్దార్ శిరీష, పోలీసు స్టేషన్‌లో సీఐ ఓబులేసు, తొండవాడలోని జీఎన్ఎస్ ఉర్దూ, అరబిక్ పాఠశాలల్లో ప్రిన్సిపల్ ముబారక్ జాన్ జెండా ఎగురవేశారు. కల్యాణీ డ్యాం సమీపంలోని పీటీసీ కళాశాలలో ప్రిన్సిపల్ రాధాకృష్ణ జెండా వందనం నిర్వహించారు. శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

పాకాల మండలంలో..

పాకాల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. వెలుగు, తహసీల్దార్ కార్యాలయాల్లో, ప్రభుత్వ ఆస్పత్రికి సమీపంలోని మసీదులో, అన్ని పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తమ దేశ భక్తి చాటుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజశేఖర్ జెండాను ఎగరవేసి ఈ రోజు ప్రత్యేకతను పోలీసులకు వివరించారు.

చిన్నగొట్టిగల్లు మండలంలో...

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలోని భాకరాపేట సీఐ కార్యాలయం వద్ద సీఐ తులసీరాం, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో దేవేంద్రబాబు, తహసీల్దార్ కార్యాలయం వద్ద హనుమాన్‌నాయక్, భాకరాపేట పోలీస్ స్టేషన్‌పై ఎస్‌ఐ ప్రకాష్‌కుమార్, గ్రామ సచివాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు, అన్ని ప్రభుత్వ పాఠశాలల వద్ద జెండాలు ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. భాకరాపేట పాఠశాల విద్యార్థుల ప్రదర్శన, వేషధారణలు ఆకట్టుకున్నాయి.

ఎర్రావారిపాళెంలో..

ఎర్రావారిపాళెం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తహసీల్దార్ దస్తగిరయ్య, ఎంపీడీవో అమరనాథ్, ఎస్‌ఐ వెంకటేశ్వర్లులు జెండా ఆవిష్కరించారు. పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

తిరుచానూరు: పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ రామచంద్రారెడ్డి త్రివర్ణ పతాన్ని ఆవిష్కరించి, అమరవీరుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, పంచాయతీ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

రామచంద్రాపురంలో..

రామచంద్రాపురం: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చిన్న వెంకటేశ్వర్లు, ఎంఈఓ వెంకటసుబ్బమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ గిరిబాబు, సచివాలయాల్లో సెక్రటరీలు, సర్పంచులు జెండా ఆవిష్కరణ చేశారు. సి.రామాపురం సమీపంలోని వెరిటాస్ సైనిక్ స్కూల్లో విద్యార్థుల సైనిక విన్యాసాలు ఆకట్టుకున్నాయి.


స్విమ్స్‌లో జెండావందనం చేస్తున్న డైరెక్టర్ వెంగమ్మ


భాకరాపేట: భారతదేశం మ్యాప్ ఆకారంలో విద్యార్థులు




విశ్వం స్కూల్లో విద్యార్థుల వేషధారణ, తుమ్మలగుంటలోని సాయిసుధ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో.. ఎస్వీ మెడికల్ కళాశాలలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, గురువులు

క్లుప్తంగా

ఉచిత వినికిడి పరీక్షలు



తిరుపతి కల్చరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ సౌజన్యంతో తిరుపతిలోని బ్లూమ్స్ చైల్డ్ డెవలప్‌మెంట్, రిహాబిలిటేషన్ సెంటర్‌లో గురువారం ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహించారు. చెన్నైకి చెందిన ప్రముఖ ఆడియాలజిస్ట్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి భారీ రాయితీతో వినికిడి యంత్రాలు అందజేశారు.

అనాథలకు దుస్తుల పంపిణీ



తిరుపతి కల్చరల్: ఇటీవల మృతి చెందిన ఉపాధ్యాయుడు, కళాకారుడు కొత్తపల్లి ఆనందరావు జ్ఞాపకార్థం వారి తండ్రి కొత్తపల్లి మునిరత్నం ఆధ్వర్యంలో గురువారం రేణిగుంటలోని అభయక్షేత్రంలోని అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. సుమారు లక్ష రూపాయలు విలువ చేసే బట్టలు, పుస్తకాలు, ఇతర వస్తువులను అభయ క్షేత్రానికి అందజేశారు. కొత్తపల్లి శంకరయ్య, బాపూజీ, హేమంత్, అభయ క్షేత్రం నిర్వాహకురాలు తస్లీమా పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట



రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు సమీపంలో ఉన్న శనైశ్వర ఆలయ ప్రాంగణంలో గురువారం భక్తిశ్రద్ధలతో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మాధికారి ఉంగరాల సుబ్రమణ్యం శర్మ స్వామివారిని ధాన్యాది వాసం నుంచి జలాధివాసానికి తరలించి వేద మంత్రోచ్ఛారణల నడుమ ప్రాణప్రతిష్ఠ చేశారు. అనంతరం ప్రత్యేక పుష్పాలు, ఆభరణాలు, నూతన వస్త్రాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

పోగొట్టుకున్న గొలుసు అప్పగింత

తిరుపతి క్రైం: పేరూరుకు చెందిన మహిళ పోగొట్టుకున్న బంగారు గొలుసును గంటల వ్యవధిలోనే వారికి తిరిగి ఈస్ట్ పోలీసులు అప్పగించిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఈస్ట్ సీఐ శివప్రసాద్‌రెడ్డి కథనం మేరకు, పేరూరుకు చెందిన ప్రేమలత తన పిల్లలతో కలిసి సొంత పనుల నిమిత్తం మధ్యాహ్నం ఆటోలో తిరుపతికి వచ్చి ఇంటికెళ్లింది. అప్పుడు తన 22 గ్రాముల బంగారు గొలుసు పోయినట్లు గుర్తించి డీజీ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించింది. డీజీ కంట్రోల్ రూమ్ ఆదేశాల మేరకు ఈస్ట్ సీఐ శివప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో ఆమె తిరిగిన ప్రాంతమంతా వెతికించగా ఈస్ట్ పోలీస్ స్టేషన్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద ఆమె గొలుసు తిరిగి లభ్యమైంది. వెంటనే పోలీసులు ఆమెకు గొలుసును అప్పగించారు.


బాధితురాలికి గొలుసును అప్పగిస్తున్న సీఐ శివప్రసాద్ రెడ్డి

నాగలింగేశ్వరి ఆలయంలో వార్షికోత్సవ పూజలు

పాకాల: మండలంలోని పాలిసేనివారిపల్లెకు సమీపంలో ఉన్న నాగలింగేశ్వరి దేవి దేవస్థానంలో 12వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు భాస్కర్‌రెడ్డి, ఇందుమతి ఆధ్వర్యంలో రాజశేఖర్, సోమశేఖర్, మణికంఠ, రోచనా భరద్వాజ్ దీక్షితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి గణపతి పూజ, ధ్వజారోహణం, కలశస్థాపన, నవగ్రహోమం, మృత్యుంజయ హోమం, చండీ హోమం, పూర్ణాహుతి, మంగళహారతి, కలశపూజ, వేదపారాయణము, కుంకుమార్చన, మంత్రపుష్పం వంటి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానికులతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఈ పూజలలో పాల్గొని నాగలింగేశ్వరిదేవి కృపకు పాత్రులయ్యారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.


హోమం నిర్వహిస్తున్న నిర్వాహకులు, దీక్షితులు

సైన్స్ సెంటర్‌లో ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభం


ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న తుడా వీసీ హరికృష్ణ

తిరుపతి అలిపిరి: తిరుపతి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం(సైన్స్ సెంటర్)లో ఏర్పాటు చేసిన పోర్ట్రెయిట్ పెయింటింగ్స్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను గురువారం తుడా వైస్ చైర్మన్ సూర్యదేవర హరికృష్ణ ప్రారంభించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా తిరుపతి ఆర్ట్ సొసైటీతో కలిసి 73 మంది కళాకారులు తెలుగు రాష్ట్రంలోని స్వాతంత్ర్య సమరయోధుల పోర్ట్రెయిట్ పెయింటింగ్స్‌ను ప్రదర్శింపజేశారు. ఈ ఎగ్జిబిషన్‌కు తుడా వీసీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధులను నేటితరానికి పరిచయం చేయడానికి ఇలాంటి ప్రదర్శన ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్ ఈ నెల 30 వరకు ఉంటుందని రీజనల్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా చిన్నారులకు అక్షరాభ్యాసం

తిరుపతి కల్చరల్: వసంత పంచమిని పురస్కరించుకొని రాముల వారి దక్షిణ మాడ వీధిలోని చిగోరా ఆధ్యాత్మిక కేంద్రంలో గురువారం శాస్త్రోక్తంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సరస్వతీ అమ్మవారిని కొలువు తీర్చి గణపతి, సరస్వతీ హోమం నిర్వహించారు. అనంతరం 50 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఇందులో పాల్గొని వారికి బాసర సరస్వతీ క్షేత్రం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన అమ్మవారి అక్షింతలు, కుంకుమ, ప్రసాదం, టీటీడీ వారి పుస్తక ప్రసాదాన్ని అందజేశారు. దీనికి ముందు చిగోరా ఆధ్యాత్మిక కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే వివాహ కానుక పంపిణీ



చంద్రగిరి: స్థానిక కొత్తపేటకు చెందిన నూతన వధూవరులకు గురువారం ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, సర్పంచ్ ముదికుప్పం రూప చేతుల మీదుగా ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంపించిన వివాహ కానుకను అందజేశారు. కొత్తపేట మాతావీధికి చెందిన తానాటి యశస్విని, కార్వేటినగరం మండలం గంగమాంబపురానికి చెందిన లోకనాథరెడ్డికి వివాహం నిశ్చయమైంది. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన వధూవరులకు బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, బాసికం, పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు–కుంకుమతో కూడిన కానుకను అందజేశారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ



తిరుచానూరు: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో గురువారం మాజీ సర్పంచ్ సీఆర్ రాజన్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన తండ్రి సీఆర్ రామకృష్ణా రెడ్డి జ్ఞాపకార్థంగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.25వేలు ఉపకారవేతనాలు, క్రీడాకారులకు యూనిఫామ్ కొనుగోలు నిమిత్తం మరో రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మురళి, ఉపాధ్యాయులు లీలా ప్రశాంత్, ప్రశాంతి, హరినాథ్ రెడ్డి, మూర్తి, పళని, విద్యార్థులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



తిరుపతి అలిపిరి: టీటీడీ ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటి సారి ముద్రించిన 2023 డైరీలను గురువారం టీటీడీ ఈవో ధర్మారెడ్డి ఆవిష్కరించారు. ఆ సంఘ నాయకులు, జేఈవోలు, సీవీఎస్‌వో పాల్గొన్నారు.